

నేడు యోగా దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : శ్వాసపై ధ్యాసతో యోగాను సాధన చేస్తే ఆసుపత్రులకు వెళ్ళనవసరం లేని ఆరోగ్యకర జీవితం సొంతమవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ తెలిపారు.జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా మంగళవారం ఉదయం నగరంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన మెగా యోగాసాధనలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవానికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన రాష్ట్రంలోని విశాఖకు వస్తున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా యోగ పై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్న రాష్ట్ర ముఖ్యమంత్రి, ప్రధాన కార్యదర్శుల ఆదేశాల మేరకు జిల్లాలో రాబోయే నెలరోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. డి ఎస్ డి ఓ యతిరాజ్, సెట్నెల్ సిఇఒ నాగేశ్వరరావు, కార్యక్రమ నిర్వాహక ప్రతినిధులు విగ్నేష్, విజయ్ కుమార్ రెడ్డి ఉన్నారు.

ఇకపై 'రేషన్' షాపుల వద్దే..!

రేషన్ దుకాణాలు వద్దే ఇక మీదట బియ్యం, సరుకులు పంపిణీ చేయనున్నారు. రాష్ట్ర కేబినెట్‌లో మంగళవారం కీలక నిర్ణయం తీసుకున్నారు. గత ప్రభుత్వం ఇంటింటికి వాహనాల ద్వార రేషన్ బియ్యం సరఫరా చేసింది. ఈ నిర్ణయాన్ని డీలర్లు వ్యతిరేకించినా ప్రభుత్వం అమలు చేసింది. అందుకోసం జిల్లా వ్యాపితంగా 348 వాహనాలను ప్రభుత్వం కొనుగోలు చేసింది. ఒక్కో వాహనంకు నెలకు రూ.27 వేల బిల్లులు చెల్లించేవారు. ఈ వాహనాలు అన్ని ఇఎంఐ పద్ధతిలో వాహనదారులు తీసుకున్నారు. 60 సంవత్సరాలు దాటిని వృద్ధులకు మాత్రమే డీలర్లు ఇంటి వద్దకు రేషన్ తీసుకెళ్లనున్నారు. ఈ నిర్ణయంతో జిల్లా వ్యాపితంగా డీలర్లు సంబరాలు చేసుకుంటున్నారు..

- ◆జూన్ ఒకటి నుంచి అమలు
- ◆ప్రభుత్వం కీలక నిర్ణయం
- ◆డీలర్లు సంబరాలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరా శాఖలో కీలక నిర్ణయం తీసుకుంది. పాత పద్ధతిలోనే రేషన్ కార్డు దారులకు బియ్యం , సరుకులు పంపిణీ చేయనున్నారు. జిల్లా వ్యాపితంగా గతంలో 1850 రేషన్‌షాపులున్నాయి. జిల్లా విభజన తర్వాత 1513 రేషన్ షాపుల య్యాయి. గతంలో రేషన్‌కార్డు దారులు షాపుల వద్దకు వెళ్లి బియ్యం, చక్కెర, కందిపప్పు, నూనె, వంటి నిత్యావసర సరుకులు తెచ్చుకునేవారు. డీలర్లకు ప్రభుత్వం కొంత శాతం కమీషన్ ఇచ్చేది. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ శాఖలో కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. కార్డు దారులు షాపుల వద్దకు వెళ్లి గంటలు గంటలు క్యూల్లో నిలుచోకుండా ఇంటింటికి రేషన్ పథకం తీసుకొచ్చారు.గతంలో సరుకుల కోసం పేదలు కూలీ పనులు మానుకొని మరీ షాపుల వద్ద పడిగాపులు కాచే పరిస్థితులుండేవి. గత ప్రభుత్వం జిల్లా వ్యాపితంగా 348 వాహనాలు కొనుగోలు చేసింది. ప్రతి నెలా ఒకటో తేది నుంచి ఐదు వరకు ఇంటింటికి వెళ్లి సరుకులు సరఫరాచేసేవారు. ఇంటింటికి వెళ్లకపోయినా వీధి వీధికి వెళ్లి సరుకులు సరఫరా చేశారు. ఈ నిర్ణయంతో జిల్లా వ్యాపితంగా ఉన్న డీలర్లు ఆందోళన చేశారు. ప్రభుత్వం నిర్ణయం ప్రకారం అమలు జరుగుతూ వచ్చింది. ఈ నిర్ణయం తీసుకున్నా సర్వర్లు సరిగా పనిచేయకపోవడంతో అప్పుడు, ఇప్పుడు ఇబ్బందులు పడేవారు. ఈ నిర్ణయం కార్డుదారులకు కొంత ఉపశమనంగానే చెప్పొచ్చు. ఈ నిర్ణయం ద్వార 30 శాతం మందికి రేషన్ బియ్యం ఇవ్వలేదని, సరుకులు పక్కదారి పట్టాయని ప్రభుత్వం బావిస్తోంది. ఐవిఆర్ఎస్ సర్వేలోని ఇది బయటపడింది. ఇటీవల కాలంలో రేషన్ బియ్యం పెద్ద ఎత్తున ఇతర ప్రాంతాలకు తరలిపోతున్నాయి. వీటిని కట్టడి చేయడానికి ప్రభుత్వం కొత్త నిర్ణయం తీసుకుంది.

జూన్ 1 నుంచి రేషన్ షాపుల వద్దే..!

ఇకపై రేషన్ షాపుల వద్దే సరుకులు తీసుకునేలా ప్రభుత్వం నిర్ణయం చేసింది. మంగళవారం సిఎం అధ్యక్షతన జరిగిన రాష్ట్ర కేబినెట్‌లో కీలక నిర్ణయం తీసుకున్నారు. జూన్ 1 నుంచి ఇది అమల్లోకి రానుంది. ప్రతి నెలా ఒకటి నుంచి 15 వతేదీ వరకు రేషన్ షాపుల వద్ద సరుకులు ఇస్తారు. జిల్లా వ్యాపితంగా 7 లక్షలకు పైగా రేషన్‌కార్డులున్నాయి. ఇప్పటికే రేషన్ దుకాణాలు మూతపడడంతో అద్దెకు తీసుకున్న వారు తిరిగి ఇచ్చేశారు. ఈ నిర్ణయంతో ప్రజలు కొంత అసహనం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో 348 వాహనాలు ఇఎంఐ పద్ధతిలో తీసుకున్నారు. వీటికి ఇంకా ఇఎంఐ బకాయిలు న్నాయి. అప్పటి వరకు మరోశాఖ అవసరాల కోసం వీటిని వినియోగించనున్నారు. ప్రభుత్వ నిర్ణయంతో జిల్లావ్యాపితంగా రేషన్ డీలర్లు సంబరాలు చేసుకుంటున్నారు. పాత వారికే రేషన్ డీలర్లుగా ఇస్తారు. ప్రభుత్వం మారడంతో తమ వారికి కొత్తగా ఇస్తారా అర్థం కావడం లేదు. విది విధానాలు వచ్చిన తరువాత తెలియనున్నాయి.

కార్మిక చట్టాలను పునరుద్ధరించాల్సిందే..!

-ట్రేడ్ యూనియన్ల డిమాండ్

-నగరంలో భారీ ప్రదర్శన

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల న్యాయమైన హక్కులను పరిరక్షించాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. మంగళవారం కార్మిక, కర్షక, ఉద్యోగ, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గాంధీబొమ్మ సెంటర్ నుంచి మద్రాసుబస్టాండ్ వరకు భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ కార్యక్రమానికి సిఐటియు నగర కార్యదర్శి జి.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అజయ్‌కుమార్ మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా కేంద్ర కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాలు, పెన్షనర్లు అందరూ కార్మిక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా సమ్మె చేపట్టాలని నిర్ణయం తీసుకున్నాయన్నారు. అయితే దేశంలో నెలకొన్న యుద్ధ పరిస్థితులను పరిగణలోకి తీసుకోని సమ్మెను జూలై 9వ తేదీకి వాయిదా వేశాయన్నారు. ప్రధానంగా ఈ సమ్మె యజమానులకు అనుకూలమైన 4 లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలని, కాంట్రాక్టు అవుట్‌సోర్సింగ్ కార్మికులందరికి ఉద్యోగ భద్రత కల్పించాలని, అధిక ధరలు తగ్గించాలని, అసంఘటిత రంగ కార్మికుల సమగ్ర శాసనం చేయాలని, ఇటువంటి న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం అన్ని కేంద్ర కార్మికసంఘాలు దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు నిచ్చారన్నారు. దేశంలో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితుల దృష్ట్యా సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేశారన్నారు. సాధారణంగా హక్కులను కాపాడాలని ఈ నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి శంకరకిషోర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యవస్థను నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తుందన్నారు. అమెరికా ఒత్తిళ్లకు సాగిలా పడుతుందన్నారు. ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు టి

నెల్లూరు నగరలో కార్మిక సంఘాల భారీ నిరసన ప్రదర్శన

ఎస్ సాగర్ మాట్లాడుతూ గత పదేళ్లుగా దేశ వ్యాప్తంగా కార్మిక, ఉద్యోగులు కోట్లాది మంది వీదుల్లోకి వచ్చి కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని ప్రయత్నిస్తున్న 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూన్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలన్నారు. ఐఎఫ్‌టియు న్యూ జిల్లా నాయకులు యానాదయ్య,పలువురు కార్మిక సంఘాల నాయకులు ప్రసంగించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు టి.వి.వి.ప్రసాద్, నగర అధ్యక్షులు అత్తిమూరు శ్రీనివాసులు, రూరల్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, కె.పెంచలనర్సయ్య, ఐఎఫ్‌టియునాయకులు రాంబాబు, ఏఐటియుసి నాయకులు ఆంజనేయులు, సిరాజ్, ఏఐఎఫ్‌టియు న్యూ నాయకులు శర్వణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : కేంద్ర ప్రభుత్వం విధించిన 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కోరుతూ మంగళవారం కందు కూరులో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంకమ్మ దేవాలయం దగ్గర నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు జరిగింది. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాసి 4 లేబర్ కోడ్లను విధించి కార్మికులను వీధులు పాలు చేసిందన్నారు. వెంటనే లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా నాయకులు, ఎస్ ఎ గౌ స్, జీవివి కుమార్, గుడ్లూరు మండల కార్యదర్శి, కొట్టే వెంకయ్య,, ఉలవపాడు మండల కార్యదర్శి ఎస్ డి గౌస్ బాషా, డివైఎఫ్ఐ గుడ్లూరు మండల కార్యదర్శి గుత్తి మల్లికార్జున, ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు సుంకర విజయలక్ష్మి, అంగన్‌వాడీ ఉలవపాడు ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి, కందుకూరు లీడర్ ప్రభావతి,సిఐటియు నాయకులు, ఎస్ పవన్ కుమార్, ఎన్ తిరుపాల్, గుడ్లూరు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు చేవూరు సైమాన్, బెల్లంకొండ నారాయణ, రైతు సంఘం నాయకులు దామా కష్ణయ్య, డిఎం రాయుడు ఉన్నారు.

కందుకూరులో నిరసన తెలుపుతున్న సిఐటియు నాయకులు

హనుమాన్ జయంతికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - లింగసముద్రం : ఈనెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా లింగసముద్రం పంచాయతీ పరిధిలోని బలిజ పాలెం వద్ద ఉన్న హనుమాన్ గుడి వద్ద భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈపాటికి గుడిని ముస్తాబు చేశారు. హనుమాన్ జయంతికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశారు.ఉదయం 9గంటలకు పూజా కార్యక్రమంతో ప్రారంభమవుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. మధ్యాహ్నం 12గంటలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సా యంత్రం 4గంటల సాయంత్రం నుండి హనుమాన్ శోభా యాత్ర ఉంటుందని తెలిపారు.

ఎపిఐఐసికి 658 ఎకరాలు

కేబినెట్ నిర్ణయం

ప్రజాశక్తి- నెల్లూరుప్రతినిధి : రాష్ట్ర కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. జిల్లాలోని కృష్ణపట్నం వద్ద పైనా పురం గ్రామంలో 658 ఎకరాల భూమిని ఏపి ఐఐసి అప్పగించింది. ఈ మేరకు కేబినెట్ నిర్ణయం తీసుకున్నారు.దీనిని ఇండస్ట్రీయల్ పార్క్ కోసం కేటాయించనున్నారు.

శ్రీనివాసరావుకు ఉద్యోగోన్నతి

ప్రజాశక్తి -నెల్లూరు : విద్యుత్ శాఖలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సివిల్ గా నెల్లూరులో పనిచేస్తున్న కె.శ్రీనివాస రావుకి ఎస్ ఈ గా ఉద్యోగన్నతి కల్పిస్తూ ఆ శాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీచేశారు. తిరుపతి సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్.ఈ.) సివిల్, కార్పొరేట్ ఆఫీస్ లో పోస్టింగ్ ఇచ్చారు. ఆయనకు ఎస్ఇ వి.విజయన్ తదితరులు అభినందనలు తెలిపారు.

'ఆంధ్రకేసరి'కి నివాళి

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రకేసరి టంగుటూరు ప్రకాశం పంతులు వర్ధంతి సందర్భంగా పలువురు పుర ప్రముఖులు పాల్గొని ఘన నివాళులు అర్పించారు. కందుకూరు కోవూరురోడ్డు ప్రకాశం సర్కిల్ లో ఆంధ్ర కేసరి సేవా సమితి సభ్యులచే ప్రతిష్ఠించ బడిన నిలువెత్తు విగ్రహానికి సేవాసమితి బాధ్యులు పూల మాలలువేశి ఘనంగా నివాళులు అర్పించారు. నందనవనం రామ సుబ్బారావు, డాక్టర్ తన్నీరు మల్లిఖార్జునరావు, నారాయణం రాధాకష్ణ మాచార్యులు, పెట్లూరి సుబ్బారావు,చెక్కా వెంకట కేశవరావు, కెఎస్.వెంకటేశ్వర్లు ,రావులకొల్లు వెంకటేశ్వర్లు(ఆర్.వి.), రావుల కొల్లు బ్రహ్మానందం, ఏ.వి.రావు, పిన్న మరాజు సురేష్, గాదిరాజు నాగరాజు, బి.జె.పి.వరప్రసాదరావు, శ్రీనివాసదీక్షితులు, జీ.వి. శేషగిరి రావు, వాకాణి శేషాచార్యులు, కాకర్ల రాజగోపాల్, గణపతిరాజు వాసుదేవరావు, సామాను బ్రహ్మయ్య ఉన్నారు.

కందుకూరులో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కందుకూరు : సినీ నటుడు, జూనియర్ ఎన్‌టిఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో లో కందుకూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మంగళవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ పాకెట్స్ సంఖ్య తక్కువగా ఉన్న నేపథ్యంలో కందుకూరు ఎన్టీఆర్ ఫ్యాన్స్ స్వయం గా ముందుకు వచ్చి ఈ శిబిరం ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆత్తోట మధుబాబు మాట్లాడారు. కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పెద్ద సంఖ్యలో గైనిక్ ఆపరేషన్లు జరుగుతుంటాయన్నారు. ప్రజలు బ్లడ్ ప్యాకెట్స్ కోసం ఒంగోలు, కావలి కేంద్రాలకు వెళ్లాల్సి వస్తుందన్నారు. ఈ నేపథ్యంలో తమవంతు బాధ్యతగా 25 మంది రక్తదానం చేసినట్లు తెలిపారు.బ్లడ్ బ్యాంక్ డాక్టర్ షాజావుద్దీన్ ఎన్‌టిఆర్ ఫ్యాన్స్‌కు అభినందనలు తెలిపారు. ఎన్టీఆర్ అభిమానులు బెల్లం మనోజ్ ,నాగరాజు, సాయి ప్రకాష్, పసుపులే నరేష్, సాయి తరుణ్, శ్రీకాంత్, అభిమానులతో పాటు ఏరియా హాస్పిటల్ సిబ్బంది రామారావు, శ్రీలత, విజయ, ఆదాము తదితరులు పాల్గొన్నారు



నెల్లూరు విద్యార్థికి గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : అనంతపపురం జె.ఎన్.టి.యు యూనివర్సిటీ పరిధిలోని అనుబంధ ఇంజినీరింగ్ కళాశాల కొడవలూరు మండలం, నార్త్ రాజుపాలెంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీ (ఎస్.వి.సి.ఎన్) 2020-24 బ్యాచ్ లో ఇంజినీరింగ్ పూర్తి చేసిన కాళిదాసు వెంకట కార్తీక్ అనే విద్యార్థికి 2023-24 విద్యా సంవత్సరానికి గాను బి.టెక్ ఇ.సి.ఇ (ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్) విభాగంలో గోల్డ్ మెడల్ లభించింది. ఇటీవల అనంతపూర్‌లోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం ఆవరణలోని యన్.టి.ఆర్ ఆడిటోరియం లో జరిగిన వర్సిటీ 14వ స్నాతకోత్సవ వేడుకలో గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ చేతులమీదుగా బంగారు పతకం అందుకున్నారు. జె.ఎన్.టి.యు ఉప కులపతి ప్రొఫెసర్ హెచ్.సుదర్శనరావు, ముఖ్య అతిథి కాన్పూర్ ఐ.ఐ.టి విశ్రాంత ఆచార్యులు ఎం.ఆర్.మాధవ్, రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య,గౌరవ డాక్టరేట్ గ్రహీత సత్యనారాయణ చావా,పాలక మండలి సభ్యులు, డీన్‌ల సమక్షంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. జె.ఎన్.టి.యు మెయిన్, ప్రాంతీయ ఇంజినీరింగ్ కళాశాలల పరిధిలో మొత్తం 26 మంది విద్యార్థులు 41 బంగారు పతకాలు పొందారు. .ఇందులో 27 పతకాలు బాలికలకు దక్కాయి. కార్తీక్ తండ్రి విజయచంద్ర వింజమూరు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బయాలజీ టీచర్ గా, తల్లి ఉషారాణి గృహిణిగా ఉన్నారు.



గవర్నర్ నుంచి గోల్డ్ మెడల్ అందుకుంటున్న కార్తీక్

'వేమిరెడ్డి'కి మహానాడు బాధ్యతలు

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : ఈ నెల 27 నుంచి 29 వరకు కడపలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న టిడిపి మహానాడులో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి అధిష్టానం కీలక బాధ్యతలు అప్పగించింది. మంత్రి నారా లోకేష్ కన్వీనర్‌గా 12 మందితో కూడిన సమన్వయ కమిటీలో సభ్యులుగా ఎంపి వేమిరెడ్డిని ఎన్నుకుంది. ఆర్థిక వనరుల కమిటీ మెంబర్‌గా మరో కమిటీలో స్థానం కల్పించింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం మహానాడుకు సంబంధించిన వివిధ కమిటీలను ప్రకటించింది. మహానాడు అంతటినీ సమన్వయం చేసుకోవడం, మహానాడుకు ఆర్థిక వనరుల మద్దతు వంటి అంశాలను ఈ కమిటీలు చూస్తాయి.

వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎంపి

మహిళలకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు

కందుకూరు మండలం పందలపాడు సచివాలయం పరిధిలోని ఒకటో అంగన్‌వాడీ కేంద్రం లో కిషోరి వికాసం లో భాగంగా సూపర్‌వైజర్ ప్రభావతి ఆదేశాల ప్రకారం లింగ వివక్షత అనే అంశంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు మంగళవారం జరిగింది. మహిళా పోలీసు గిరిజ మాట్లడుతూ లింగ వివక్ష అనేది ప్రపంచవ్యాప్తంగా వ్యక్తులను ప్రభావితం చేసే ఒక విస్తతమైన సమస్య అని ఇది వారి లింగం ఆధారంగా ప్రజల పట్ల అన్యాయంగా ప్రవర్తించడాన్ని సూచిస్తుందన్నారు. దీని ఫలితంగా అవకాశాలు, వనరులు , హక్కులకు అసమాన ప్రాప్యత లభిస్తుంది.మహిళలు, బాలికలు తరచుగా అసమానంగా ప్రభావితమవుతారన్నారు. అంగన్వాడీ టీచర్, గ్రామ ప్రజలు, బాలికలు పాల్గొన్నారు.

మహిళలకు అవగామన కల్పిస్తున్న దృశ్యం

పారిశుధ్య పనులు పర్యవేక్షణ

ప్రజాశక్తి-నెల్లూరు : నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో అనధికారంగా నిర్మాణం అవుతున్న భవనాలకు నోటీసులు జారీ చేసి ఛార్జ్ సీట్ ఫైల్ చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. మంగళవారం నగరంలోని పలు డివిజన్లలో పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక వనంతోపు, భక్తవత్సల నగర్, కరెంట్ ఆఫీస్ కూడలి తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు.డివిజన్ పరిధిలో అవసరమైన ప్రాంతాల్లో నూతన డ్రైను కాలువల నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణానికి అంచనాలను సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ సూచించారు.

పలువురికి తాకీదులు : డివిజన్ పరిధిలోని డ్రైనేజీ కాలువల్లో పూడిక సరిగ్గా తీయక దోమల వ్యాప్తికి కారణం అవుతున్న సెక్రటరీ, ఆప్కాస్ మేస్త్రిలుగా వ్యవహరిస్తున్న ముగ్గురికి నగర పాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు చైతన్య నోటీసులు జారీ చేశారు. మంగళవారం ఆయన పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా 18 వ వార్డులో పర్యటించారు. కార్పొరేషన్‌లోని పలువురు ఆర్ఐలకు స్థాన చలనం కలిగిస్తూ ఉత్తర్వ్యులు జారీ చేశారు. ఇప్పటి నగర పాలక సంస్థ కార్యాలయంలో పలు విభాగాల్లో పనిచేస్తున్న 10 మందికి మరో సెక్షన్‌కు బదిలీ చేస్తు ఉత్తర్వ్యులు విడుదల చేశారు.

పూడికతీత పనులు పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు

మేజర్ మైనర్ డ్రైన్ కాలువలలో పూడికతీత పనుల కోసం రూపొందించిన నూతన మిషన్ ను ప్రయోగాత్మకంగా ఉపయోగించి ఫలితాలను నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పరిశీలించారు. స్థానిక రామ్మూర్తి నగర్ ప్రాంతంలోని ప్రధాన డ్రైన్ కాలువకు జెన్ రోబోటిక్స్ మెషిన్ ను అనుసంధానించి పూడికతీత పనులను మంగళవారం చేపట్టారు. ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ శ్రీనివాసులు, ఏ.ఈ పాల్గొన్నారు.

'మెడికవర్'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని మెడికవర్ హాస్పిటల్ వైద్యులు ఓ మహిళ మెదడులోని అత్యంత కీలకమైన ప్రదేశంలో ఏర్పడ్డ కణితిని 5 గంటల ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా తొలగించారు. మంగళవారం మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ న్యూరో సర్జన్ డాక్టర్ గంగపట్నం దినేష్ విలేకరుల సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. గూడూరు సమీపంలోని చెంబర్తి గ్రామానికి చెందిన 50 ఏళ్ల లక్ష్మీ అనే మహిళ కిందపడిపోవడంతో భర్త పెంచలయ్య ఇతర కుటుంబసభ్యులు పరిశీలించగా కాలు, చేయి చచ్చుబడిపోయినట్లు గుర్తించి వైద్యచికిత్సల నిమిత్తం నగరంలోని ఓ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రికి తరలించే లోగా ఆ మహిళా కోమాలోకి వెళ్లిపోవడంతో మెరుగైన చికిత్సల నిమిత్తం నగరంలోని మరో ఆసుపత్రికి తరలించారని అక్కడా నయం కాకపోవడంతో కొందరి సూచనల మేరకు చెన్నైకి తరలించారన్నారు. అయితే నెలలు గడుస్తున్నా ఆరోగ్యంలో ఎలాంటి పురోగతి లేకపోగా ఇంకా కోమాలోని ఉండటంతో నగరంలోని మెడికవర్ ఆస్పత్రికి తీసుకొచ్చినట్లు డాక్టర్ దినేష్ వెల్లడించారు. తాము పరీక్షలు నిర్వహించగా మెదడులోని అత్యంత కీలకమైన ప్రదేశంలో కణిత ఉన్నట్లు గుర్తించామన్నారు. వెంటనే శస్త్ర చికిత్స చేయాలని కుటుంబసభ్యులకు వివరించగా వారు సమ్మతితో శస్త్ర చికిత్స నిర్వహిం చామన్నారు. దాదాపు 5 గంటల పాటూ శ్రమించి కణితను విజయవంతంగా తొలగిం చామన్నారు. ప్రస్తుతం ప్రస్తుతం ఆమె పనులు ఆమె చేసుకుంటూ ఆరోగ్యకరమైన జీవనాన్ని సాగిస్తున్నారని వెల్లడించారు. రోగి లక్ష్మీ భర్త పెంచలయ్య డాక్టర్లకు కృతజ్ఞతలు తెలిపారు. డాక్టర్ గంగపట్నం దినేష్ తో పాటూ మెడికవర్ హాస్పిటల్ సెంటర్ హెడ్ డాక్టర్ ధీరజ్ రెడ్డి, న్యూరో విభాగం వైద్యులు, సిబ్బంది, పిఆర్ఒ చందు వర్మ పాల్గొన్నారు.

పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

ప్రజాశక్తి-నెల్లూరు

నగర పాలక సంస్థ ఆధ్వర్యంలోని వివిధ మున్సిపల్ పాఠశాలల్లో దాతల సౌజన్యంతో అధునాతన వసతులను కల్పించేందుకు ప్రణాళికలను సిద్ధం చేయాలని కమిషనర్ వై.ఓ నందన్ అధికారులకు సూచించారు. మున్సిపల్ పాఠశాలల ఆధునీకరణ పనుల్లో భాగంగా కమిషనర్ మంగళవారం స్థానిక వి.ఆర్ విద్యాసంస్థల ప్రాంగణం, మూలాపేట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలకు అవసరమైన అన్ని అధునాతన వసతులు, అదనపు నూతన ఇన్ఫ్రాస్ట్రక్చర్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాలలకు కావలసిన అన్ని ఆధునిక ఏర్పాట్లను డి.ఎస్.ఆర్ సంస్థ ద్వారా సమకూరుస్తామని చైర్మన్ దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి కమిషనర్ కు

మత్తు పదార్థాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-నెల్లూరు

మాదకద్రవ్యాల వల్ల అనర్థాలపై యువతకు అర్థమయ్యేలా అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా నిర్వహించాలనికలెక్టర్ ఆనంద్ అధికారులకు సూచించారు. మంగళవారం కలెక్టర్ వారి చాంబర్‌లో నషా ముక్త భారత్ అభియాన్ కమిటీ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వ సామాజిక న్యాయం సాధికారత మంత్రిత్వశాఖ మార్గదర్శకాల మేరకు జిల్లావ్యాప్తంగా మాదక ద్రవ్యాల నివారణా కార్యక్రమాలు నిర్వహిం చాలన్నారు.జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో, జనసంచార ప్రదేశాల్లో మాదక ద్రవ్యాల వినియోగం, విక్రయం వలన దుష్ప్రరిణామాలు, చట్టపరంగా అమలవుతున్న శిక్షలపై అవగాహన కల్పించాలన్నారు విభిన్న ప్రతిభావంతుల సంక్షేమశాఖ ఎడి మహ్మద్ అయూబ్, సూపరింటెండెంట్ సంధ్యారాణి, ఐసిడిఎస్ పిడి సువర్ణ, ప్రభుత్వ ఆసుపత్రి సూప రింటెండెంట్ డాక్టర్ నరేంద్ర, ఆర్ఐవో వరప్రసాద్, బాలల సంరక్షణ అధికారి సురేష్ ఉన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్

జాబ్‌మేళా పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఎపిఎస్ఎస్‌డిసి ఆధ్వర్యంలో 31వ తేదీన కావలి పట్టణంలోని ఎంఎస్ఆర్ డిగ్రీ కాలేజీలో నిర్వహించనున్న జాబ్‌మేళా పోస్టర్‌ను కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మంగళవారం టిడిపి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఇందులో సుమారుగా 23 కంపెనీలు పాల్గొని సుమారుగా 1200 మందిని నియమించడం జరుగుతుందని ఎంఎల్ఎ తెలిపారు. కావలి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులు ఈ జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ జాబ్‌మేళాలో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లమా, పాలిటెక్నిక్, బీఫార్మసీ చేసిన నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొనవచ్చని సంస్థ ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, నైపుణ్య అభివృద్ధి సంస్థ జిల్లా ఇన్‌ఛార్జి అబ్దుల్ ఖయూమ్, తదితరులు పాల్గొన్నారు.

మురళీనాయక్‌కు నివాళులు

ప్రజాశక్తి-ఎఎస్‌పేట

స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పాకిస్తాన్‌పై జరిగిన "ఆపరేషన్ సింధూర్" యుద్ధంలో వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్రపటానికి ఎంపిపి బోయిల్ల పద్మజా రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ప్రసాద్, ఎంపిటిసిలు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయ పన్నులు జమ చేయాలి

ప్రజాశక్తి-కావలి

జిల్లాలోని మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లు, పంచాయతీలు వసూలు చేసిన ఇంటి పన్నుల్లో 8శాతం గ్రంథాలయ పన్నులు జిల్లా గ్రంథాలయ శాఖకు జమ చేయాలని లోక్‌సత్తా ఉద్యమ సంస్థ రాష్ట్ర సమన్వయ కమిటీ సభ్యులు ఎం.మాలకొండా రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆర్.సి.30 ససి / 2007 ఉత్తర్వులు మేరకు డిసిబి లెక్కల ప్రకారం పంచాయతీలు మున్సిపాలిటీలు వసూలు చేసిన ఇంటి పన్నులు ఎనిమిది శాతంను వెంటనే జమచేసి గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. గ్రంథాల యాలు పరి పరిపుష్టి కావాలన్నా ప్రజలకు జ్ఞానసంపదను అందించాలన్న గ్రంథాలయాలను అభివృద్ధి చేసి ప్రభుత్వ భవనాలు లేని చోట ప్రభుత్వ స్థలాలు కేటాయించి నూతన భవనాలను నిర్మించాలని కోరారు. గ్రంథాలయ బకాయిలను స్థానిక సంస్థల నుండి వసూలు చేసి జిల్లా గ్రంథాలయానికి జమ చేసి, వాటి అభివృద్ధికి కృషి చేయాలని అధికారులను కోరారు.

రాచవారిపల్లిలో మెడికల్ క్యాంపు

ప్రజాశక్తి-దుత్తలూరు

దుత్తలూరు మండలం రాచవారిపల్లి పంచాయతీలో 104 వాహనం ద్వారా మెడికల్ క్యాంపు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అయూబ్ అప్సర్ మాట్లాడుతూ ఇటీవల కురుస్తున్న వర్షాలకు ప్రజలు ఎక్కువ శాతం వేడి నీరు తీసుకుని తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు తెలియజేశారు. అలాగే బీపీ, షుగర్ పరీక్షలు చేసి జ్వరం, గ్యాస్ట్రిక్, దగ్గు, జలుబు వంటి రోగాలకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ అయూబ్ ఆఫ్సార్, హెల్త్ సూపర్వైజర్ ఖాజామోహుద్దీన్, హెచ్ఇ బేబీజన్, ఆషా సరోజ, హెచ్‌వి అరుణ కుమారి, 104 సిబ్బంది పాల్గొన్నారు.

గుంతలను పూడ్చాలని ఆదేశాలు

ప్రజాశక్తి-బిట్రగుంట

తాటిచెట్లపాళెం - బంగారుపాళెంకు మధ్యలో ఏర్పడిన గుంతను వెంటనే పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ కావ్య కృష్ణారెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ తాటిచెట్లపాలెం - బంగారుపాలెం మధ్యన ఆదివారం రాత్రి కురిసిన వర్షాలకు పెద్దగుంత ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడిందని బోగోలు మండల అధ్యక్షుడు మాలేపాటి నాగేశ్వరరావు, స్థానిక టిడిపి నాయకులు కొండయ్య, ప్రార్ధన రావు తెలపడంతో సోమవారం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడమని తెలిపారు. కార్యక్రమంలో బోగోలు మండల కార్యదర్శి లేళ్ల పల్లి సుధీర్ బాబు, స్థానిక నాయకులు గ్రామస్తులు తదితరులున్నారు.

విద్యుత్‌స్తంభం కూలి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ఉదయగిరి రోడ్డులోని బొట్లగుంట వద్ద మంగళవారం విషాదకర సంఘటన చోటుచేసుకుంది. విద్యుత్ స్తంభం ఒక్కసారిగా విరిగి మీద పడటంతో మద్దెల వెంకటేష్ (35) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. బాలకృష్ణారెడ్డి నగర్‌కు చెందిన వెంకటేష్ బైక్ మెకానిక్‌గా పని చేస్తున్నాడు. ప్రమాదం జరిగిన సమయంలో అతడు చికెన్ పకోడా బండికి పట్ట కడుతున్నట్లు సమాచారం. ఇంతలో ఊహించని విధంగా విద్యుత్ స్తంభం కూలి అతనిపై పడటంతో తీవ్ర గాయాల పాలై మృతి చెందాడు. ఈ ఘటన పై టూ టౌన్ సిఐ గిరిబాబు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు.

వేలంలో పాల్గొనండి..

ప్రజాశక్తి-కావలి

కావలి మండలం తమ్మలపెంట గురుకుల పాఠశాలలో శిథిలావస్థలో ఉన్న పాత భవనాలను తొలగించడానికి ఆసక్తి కలిగిన వారు బహిరంగ వేలంలో పాల్గొనవచ్చని ఆ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కే పద్మావతి ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనదలచిన వారు వివరాల కోసం తుమ్మలపెంట గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఫోన్ నెంబర్‌ను 8712625048లో సంప్రదించాల్సిందిగా కోరారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-అనంతసాగరం

మండలంలోని చిలకలమర్రి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో బుధవారం విద్యుత్ సరఫరా నిలిపివేనున్నట్లు విద్యుత్ శాఖ ఎఇ ఎం.సురేష్ బాబు మంగళవారం తెలిపారు. 24 గంటల విద్యుత్ సరఫరా లైన్లో మరమ్మతులు కారణంగా ఉదయం తొమ్మిది నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగానికి త్రీఫేస్ విద్యుత్ సరఫరా ఉదయం6 నుంచి 9వరకు ఉంటుందని ఆయన తెలిపారు. చిలకలమర్రి, విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ప్రజలు విద్యుత్ సరఫరా నిలిపివేతకు సహకరించాలని కోరారు.

22న హనుమాన్ జయంతి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్డులోని హనుమాన్ జంక్షన్‌లో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి వారి దేవస్థానంలో 22వ తేదీ గురువారం హనుమజ్జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు శనివారం తెలిపారు. వేకువజామునే స్వామి వారికి విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహిస్తున్నట్లు, అనంతరం సహస్రనామాలతో తమలపాకులతో లక్షపత్ర పూజ, సింధూర పూజలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. మధ్యాహ్నం భారీ స్థాయిలో అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నామన్నారు. భక్తులు అధికంగా పాల్గొనాలని, కార్యక్రమాలను జయప్రదం చేయాలని అర్చకులు కోరారు.

పురుషామృగగా కామాక్షితాయి

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం

శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాల్గవ రోజు స్వామి అమ్మవార్లు మంగళవారం పురుషా మృగ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం స్వామి అమ్మవార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నేడు సింహ వాహన సేవ : శ్రీ మల్లికార్జున స్వామి సమేత కామాక్షితాయి బుధవారం సింహ వాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణా ధికారి ఆర్వ భూమి శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు.

లేబర్ కోడ్‌ల రద్దుకోసం నిరసన ర్యాలీ

ఆత్మకూరులో...

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు వెంటనే రద్దు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని సిఐటియు ఆత్మకూరు మండల కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు జి వి శివప్రసాద్ మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని. కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని, కార్మికులు, కర్షకులు, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలని ఆయన అన్నారు. వందేళ్లు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి యాజమాన్యాలకు పెట్టుబడీదారులకు మేలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లగా మార్చిందన్నారు. ఇకనైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని ఆయన కోరారు. ఈ ర్యాలీలో సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, సిఐటియు మండల కార్యదర్శి కొండమూరు హజరత్తయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు గంట లక్ష్మీపతి, సిఐటియు ఉపాధ్యక్షులు డేవిడ్ రాజు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ సంధాని, యుటిఎఫ్ జిల్లా నాయకులు బి.శివప్రసాద్, ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు జి.నరసింహులు, ఆశావర్కర్ల యూనియన్ కార్యదర్శి బి.రమణమ్మ, అంగన్వాడి యూనియన్ కార్యదర్శి పి.రాధమ్మ, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి జి.నాగేంద్ర, ఎల్ఐసి యూనియన్ నాయకులు పి.రమేష్, యుఇఐయు నాయకులు మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : కార్మిక సంఘాల ఐక్య వేదిక దేశవ్యాప్త పిలుపుమేరకు మంగళవారం పట్టణంలో కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో కేంద్ర ఎన్.డి.ఎ. ప్రభుత్వం ఇటీవల కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కావలి ఏరియా ఆసుపత్రి వద్ద నుండి మాగుంట పార్వతమ్మ (ట్రంక్ రోడ్డు) రోడ్డు మీద బయలుదేరి కోర్టు సెంటర్, కూరగాయల మార్కెట్ వద్దకు చేరి, అక్కడ నుండి తిరిగి ఉదయగిరి బ్రిడ్జి సెంటర్ కు చేరుకుంది. అక్కడఉన్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, ఎఐటియుసి నాయకులు మల్లె అంకయ్య, ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గతంలో కార్మిక సంఘాలు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరించి, కార్మికులకు ప్రమాదకరమైన నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకొచ్చిందని విమర్శించారు. వీటి వల్ల కార్మికులు చాలా ఇబ్బందులు పడేపరిస్థితి ఉందని కార్మికులకు భద్రత, యూనియన్ పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కు కూడా లేకుండా పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కేంద్ర ప్రభుత్వం కార్మికులను ఇబ్బందుల్లో పెట్టే ఆలోచనతో ఇలాంటి చట్టాలను తీసుకొచ్చిందన్నారు. కేంద్ర ప్రభుత్వం పనికి తగిన వేతనం, కనీస వేతనం రూ.26వేలు. అమలు చేయలేదని, అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయలేదని, తక్కువ వేతనాలతో ఎక్కువ పనులు చేయిస్తూ కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రకరకాల పేర్లతో అనేక రకాలుగా ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేసే కార్మికుల మీద పని భారం పెంచిందన్నారు. ఎక్కువగా పని చేయిస్తూ, తక్కువ వేతనాలు ఇస్తున్నారని,ఇది చాలా దుర్మార్గమైన విషయమన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా కేంద్రం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కనీస వేతనాలు అమలు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటీకరణ ఆపాలన్నారు. అవుట్‌సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, పని భద్రత కల్పించాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కృష్ణమోహన్, బి.కృష్ణయ్య పి.తిరుపాలు, తురక శీనయ్య, ఎఐటియుసి నాయకులు ఎండ్లూరి ఆదినారాయణ, దర్గా బాబు, ఎఐఎఫ్‌టియు (న్యూ) నాయకులు ఎల్.శ్యామలమ్మ కార్మిక సంఘాల నాయకులు బిడదల మహేష్, ఒంగోలు రమేషు తోపాటు మున్సిపల్ కార్మికులు, స్కూల్ స్లీపర్లు, రైల్వే స్వీపర్లు, ఆశా వర్కర్లు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కావలిలో..

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి దుత్తలూరు

ఇటీవల కాలంలో కురుస్తున్న భారీ వర్షాలకు తరచూ విద్యుత్ ప్రమాదాలు జరగడం పరిపాటిగా మారిందని, ఫలితంగా ఎంతో మంది మృత్యువాత పడటం అంగవైకల్యాన్ని పొందడం జరుగుతుందని, ఇది చాలా బాధాకర విషయం అని, ఈ సమస్యను అధిగమించేందుకు ప్రతి వ్యక్తి విద్యుత్ పై పూర్తి అవగాహనతో వ్యవహరించాలని, ఎస్ఐ పి.ఆదిలక్ష్మి పేర్కొన్నారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ వ్యవసాయ కూలీలు, రైతులు పంపు సెట్ల వద్ద విద్యుత్ తీగల వద్ద అప్రమత్తంగా ఉండాలని, అలాగే భవన కార్మికులు, గృహస్తులు చాలా జాగ్రత్తలు వహిస్తూ విద్యుత్ ప్రమాదాలను దరి చేరనివ్వరాదని కోరారు. విద్యుత్ అనేది మానవ మనుగడలో ఒక భాగమై నందున, ప్రతి క్షణం విద్యుత్‌తో ముడిపడి ఉంటామని, ఈ నేపథ్యంలో విద్యుత్ స్తంభాల వద్ద విద్యుత్ తీగల స్విచ్ బోర్డులు, ఇళ్ళలో గృహ అవసరాల స్విచ్ బోర్డులు ట్రాన్స్ఫార్మర్‌ల వద్ద ఆచి, తూచి పనులు చేయాలని, ఏదైనాపనులు ఉంటే కరెంట్ సరఫరా నిలిపి వేసిన తర్వాత చూసుకోవాలని ఎస్ఐ ఆదిలక్ష్మి స్పష్టం చేశారు.

మాట్లాడుతున్న నాయకులు

22న 'మినీ మహానాడు'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని రవితేజ కళ్యాణ మండపంలో 22న నిర్వహించనున్న మినీ మహానాడును నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘ నాయకులు, బూత్ స్థాయి నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేద్దామని పట్టణ టిడిపి నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని ఓ ప్రయివేట్ కళ్యాణ మండపంలో మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సూచనలతో గురువారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు కార్యక్రమం జరుగుతుందన్నారు. కార్యకర్తలే బలమని నమ్మే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. క్రమశిక్షణ కలిగిన టిడిపి నాయకులు మిని మహానాడు కార్యక్రమానికి సభ్యత్వ గుర్తింపు కార్డు, పసుపు షర్టు ధరించి హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, పిడికిటి వెంకటేశ్వర్లునాయుడు, పి.జయకర్, పులిమి శైలజా రెడ్డి, ఐ.వి.రమణారెడ్డి, కౌన్సిలర్లు ఖాదర్ బాషా, మహబూబ్ బాషా, శివకోటారెడ్డి, సూరా భాస్కర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ ఖాదర్ బాషా, మాజీ సిండికేట్ ఫార్మర్స్ సొసైటీ మాజీ చైర్మన్ చిట్టమూరు వెంకటేశ్వరరెడ్డి, ఓంకార్ తదితరులు ఉన్నారు.

మందాడి చెరువు పరిశీలన

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం ముసునూరులోని మందాడి చెరువును కావలి ఎంఎల్‌ఎ దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్ జి.శ్రావణ్ కుమార్‌తో కలిసి మంగళవారం పరిశీలించారు. చెరువు కట్ట వద్ద ఏర్పాటు చేయనున్న వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ, ఇతర ఏర్పాట్లకు సంబంధించిన పలు అంశాలను ఎంఎల్ఎ అధికారులతో చర్చించారు. మందాడి చెరువు వద్ద త్వరలోనే ఒక కొత్త రూపు తీసుకురానున్నట్లు తెలియజేశారు.

సమస్యల పరిష్కారానికే గ్రామకమిటీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు

గ్రామ కమిటీల ద్వారా గ్రామాలలో ఉండే సమస్యలను పరిష్కరించేందు కోసమే గ్రామ కమిటీలను ఎంపిక చేస్తున్నామని ఎంఎల్ఎ కాకర్ల సురేష్ అన్నారు. వరికుంటపాడు మండల పరిధిలోని జడదేవి గ్రామంలో తూర్పు చన్నంపల్లి తూర్పు బోయమడుగుల జడదేవి పంచాయతీలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలను ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ సారథ్యంలో ఎంపిక చేశామన్నారు. తొలుత గ్రామాలలో ఉండే సమస్యలను స్థానిక నాయకులు ఎంఎల్ఎ కాకర్ల సురేష్ దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాలలో తాగునీటి సమస్య స్మశాన వాటికల సమస్య రెవెన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయని ఆ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంతేకాకుండా వరికుంటపాడు మండలానికి జీవనడిగా ఉన్న గండిపాలెం ప్రాజెక్టు జలాశయం నుండి 5వ నెంబర్ కాలువ ద్వారా సాగునీరు చివరి ఆయకట్టు వరకు అందించాలని కోరారు. అలాగే తూర్పు బోయమడుగుల గ్రామంలో గత సంవత్సరం రోజుల నుండి రేషన్ బియ్యం సమస్య అధికంగా ఉందని ఎంతోమంది లబ్ధిదారులకు రేషన్ అందడం లేదని ఆ సమస్యను పరిష్కరించాలని గ్రామ నాయకులు నరేంద్ర ఆధ్వర్యంలో ఎంఎల్ఎ దృష్టికి తీసుకువెళ్లారు. అనంతరం ఎంఎల్ఎ కాకర్ల సురేష్ మాట్లాడుతూ ప్రతి సమస్యను తొరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు. అనంతరం తూర్పు బోయమడుగుల గ్రామ పార్టీ అధ్యక్షునిగా ఏనుగంటి నరేంద్రను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శిగా దేవండ్ల మాలకొండయ్యను ఎంపిక చేశారు. అదేవిధంగా తూర్పు చెన్నంపల్లి గ్రామ కమిటీ అధ్యక్షునిగా బక్క అంథోని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ మధుసూదన్ రావు, కాకర్ల వెంకట్, భాస్కర్ నాయుడు, పొలిటికల్ ఇంచార్జ్ మాలేపాటి చైతన్య, జెడ్‌పిటిసి నాగేంద్ర, మాజీ మండల కన్వీనర్ వెంకయ్య, సర్పంచ్ కామేపల్లి పద్మజ, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, మండల తెలుగు యువత అధ్యక్షులు లక్ష్మీనారాయణ, వైస్ ఎంపిపి దేవనబోయిన మధు, పేరం సుధాకర్ రెడ్డి, ఓబులాపురం దేవ ప్రసన్న, పోక మహేష్, నూనె ప్రసాద్, గుర్రం గోపి, కామేపల్లి శ్రీనివాసులు, పొద మాధవ, పావులూరి నారాయణ, తాతపూడి లాభాన్, మహిళా నాయకురాలు మాగంటి శాంతి, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఎంఎల్ఎ కాకర్ల సురేష్‌ను సన్మానిస్తున్న నాయకులు

బాలికల వికాసంపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలంలోని మర్రిపాడు సెక్టార్‌లోని పల్లవోలు ఎస్‌టి కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిషోరీ వికాసంపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో సిడిపిఒ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ బాలికలకు విద్య, ఆరోగ్యం, పోషకాహారం ఆవశ్యకత ఆత్మరక్షణ, భద్రత, లైంగిక వేధింపుల నివారనపై అవగాహన కల్పించారు. బాల్య వివాహాలను నిర్మూలించి వారికి జీవనోపాధి కల్పించడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకుంటారని తెలిపారు. సమాజంలో వారికి సమానమైన హక్కులు కల్పించాలన్నారు. బాలికలకు ఆరోగ్య పరీక్షలు, శారీరకంగా వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్ వైజర్ రాధ, అంగన్‌వాడీ హెల్పర్ సుజాత, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని సచివాలయ పరిధిలో కిషోరీ వికాస కార్యక్రమం సూపర్వైజర్ పి.విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కిశోర వికాసం కార్యక్రమంలో ఆడపిల్లల పట్ల లింగ వివక్ష, అసమానతలు, గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు, వేసవి సెలవుల్లో కిషోరీ బాలికలకు అన్ని రంగాలలో పురుషులతో సమానంగా రాణించగలరని, వారికి తగిన ప్రోత్సాహం అందించి కిశోర బాలికలను భావి తరాలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చెందాలని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు కె.విజయలక్ష్మి, పి.సావిత్రి, షాకిర బేగం, జి.ఇందిరా, కె.కృష్ణకుమారి, ఎం.సుశీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ క్యాంపులో పరిశీలన

ప్రజాశక్తి-కావలి

కావలి మండలంలోని సిరిపురం గ్రామ పంచాయతీలో జరుగుతున్న ఎస్‌టి ఆధార్‌స్పెషల్ క్యాంపును మంగళవారం కావలి ఎం.పి.డి.ఒ. సి.హెచ్. శ్రీదేవి పరిశీలించారు. సిరిపురంలో జరుగుతున్న ఈ క్యాంపునకు రాజువారి చింతలపాలెం కొత్తపల్లి చలంచర్ల, సిరిపురం నుంచి ఎస్‌టి కుటుంబం నుంచి ఆధార అవసరమైన వాళ్ళ ఆధార్ కార్డును పొందుటకు ఈ క్యాంపును సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆమె తెలియజేశారు. అదేవిధంగా సిరిపురం గ్రామపంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రం పరిశీలించారు. తడి చెత్త పొడి చెత్త గురించి, ఇంటింటికి చెత్తను తీసుకెళ్లే విధానం దానిని ఎరువుగా మార్చే విధానం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

సర్వర్..సంకటం..

- 30 రోజులు గడువులో ఇప్పటికే పది రోజులు గడిచాయి

ప్రజాశక్తి-కోవూరు

రైస్ కార్డుల దరఖాస్తులను సర్వర్ సమస్యలు వెంటాడుతున్నాయి రేషన్ కార్డుల దరఖాస్తుకు అవకాశం కల్పించి ఇప్పటికీ పది రోజులు అవుతున్న దరఖాస్తుల ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు ప్రభుత్వం ప్రకటించిన 30 రోజుల గడువులు ఇప్పటికే 15 రోజుల గడువు పూర్తయి పోవడంతో కార్డుదారులలో కలవరం మొదలైంది. గత వైసిపి హయాంలో రైస్ కార్డుల ప్రక్రియ అస్తవ్యస్తంగా జరగడంతో నిజమైన లబ్ధిదారులు కార్డులు పొందలేకపోయారు. దీనికి తోడు నిబంధనలు పేరుతో ఆ ప్రభుత్వం అనేకమంది కార్డులు తొలగించింది. వారంతా ఏళ్ల తరబడి రైస్ కార్డులు కోసం ఎదురుచూస్తున్నారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డు దరఖాస్తుకు అవకాశం కల్పించడంతో వారంతా రైస్ కార్డుల కోసం క్యూ కట్టారు. ప్రతి సచివాలయానికి రోజుకు 10 నుంచి 20 దరఖాస్తులు వస్తున్నాయి. దరఖాస్తు ప్రక్రియ మాత్రం ముందుకు సాగడం లేదు. సర్వర్ రాకపోవడంతో రోజుకు ఒకటి రెండు కంటే ఎక్కువ దరఖాస్తులు చేయడానికి వీలు కావడం లేదు. గాడిన పడని వెబ్ పోర్టల్ రైస్ కార్డు దరఖాస్తులకు సంబంధించి పౌరసరఫరాల శాఖ అందుబాటులోకి తెచ్చిన సర్వర్ సమస్యలతో ముందుకు కదలడం లేదు. కార్డుల విభజన అడ్రస్ మార్పు మరణించిన వారి పేర్ల తొలగింపు కొత్తగా పుట్టిన చిన్నారుల పేర్ల చేర్పు రైస్ కార్డు సరెండర్ కొత్త కార్డుల మంజూరు వంటి సదుపాయాలకు అవకాశం కల్పించారు. అవేవీ పనిచేయడం లేదు. కేవలం పేర్లు చేర్పు కొత్త కార్డుల దరఖాస్తులు మినహా మిగిలిన ఆప్షన్లు వెబ్ పోర్టల్లో లేదని ఉద్యోగులు దరఖాస్తుదారులను తిప్పి పంపిస్తున్నారు. దరఖాస్తు ప్రక్రియ మొదలైన నాటి నుంచి ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇదిగో అదిగో అనుకుంటేనే పది రోజులు గడిచిన పోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. ఈనెల 12వ తేదీ నుంచి వాట్సాప్ గవర్నర్స్ ద్వారా దరఖాస్తుకు అవకాశం కల్పిస్తామని ప్రభుత్వం చెప్పింది. అది కూడా అందుబాటులోకి రాలేదు. సొంతగా దరఖాస్తు చేసుకునేందుకు ఆన్‌లైన్ పోర్టల్ కాకుండా ఇప్పటివరకు అందుబాటులోకి రాలేదు.



నిబంధనల్లో గందరగోళం

రైస్ కార్డు దరఖాస్తులకు సంబంధించి నిబంధనల్లోను గందరగోళం నెలకొంది. లబ్ధిదారుల ఎంపికలో సిక్స్‌ప్ వెరిఫికేషన్ తప్పనిసరి సిబ్బంది చెబుతున్నారు. సంబంధిత శాఖాధికారులు త్రీ స్టెప్ వెబ్సైట్లు మాత్రమే ఉంటుందని చెబుతున్నారు. ఇవి కూడా వెబ్ పోర్టల్ అందుబాటులోకి రాలేదు. దీంతో సిక్స్ స్టెప్ వెరిఫికేషన్‌ను అనుగుణంగానే దరఖాస్తు చేసుకోవాల్సి వస్తుంది. కొత్తగా పెళ్లయిన వారికి పెళ్లి శుభలేఖ పెళ్లి ఫొటో ఉంటే సరిపోతుందని చెబుతున్నారు. మ్యారేజ్ సర్టిఫికెట్ ఉంటేనే తప్ప దరఖాస్తు చేయడానికి వీలు కాకపోవడంతో సచివాలయ సిబ్బంది తీపి పంపుతున్నారు. దీంతో కార్డుల దరఖాస్తుల ప్రక్రియ ఒక అడుగు ముందుకు వెనక్కి అన్నట్లుగా సాగుతుంది. దరఖాస్తు ప్రక్రియ ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకుంటే ఈసారి కూడా కార్డుదారులకు ఆశావాహులకు నిరాశ తప్పదు.

నాటకం వేసిన కళాబృందం

ఎయిడ్స్ నివారణపై వీధి నాటకం

ప్రజాశక్తి-అల్లూరు

స్థానిక అంబేద్కర్ బొమ్మ వద్ద హెచ్.ఐ.వి/ఎయిడ్స్‌పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో సార్డ్స్ స్వచ్ఛంద సంస్థ వారు శ్రీనివాస బృందంతో వీధి నాటకం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వీధి నాటకం ద్వారా హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, ఎలా వ్యాపించదు, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల పట్ల వివక్షత చిన్న చూపు లేకుండా ఎలాగా సమాజంలో కలసి జీవించాలి, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ క్షయ వ్యాధి సంబంధం గూర్చి, సుఖ వ్యాధులు, చికిత్స గూర్చి, కండోమ్, ఉపయోగం గూర్చి, రక్త దానం, హెచ్.ఐ.వి / ఎయిడ్స్ ఏక్ట్ 2017 గూర్చి ప్రజలకు కళా బృందం వారు చక్కగా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమములో ప్రాజెక్ట్ మేనేజర్ జె.రూత్ బేనోమి, ఎఎన్ఎం అనిత, ఓ.ఆర్.డబ్ల్యూ కల్పన, పీర్ ఎడ్యుకేటర్స్ రేవతి, కృష్ణవేణి, గ్రామ పెద్దలు కూడా పాల్గొన్నారు.